# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 191 శనివారం 21- 03 - 2026 పేజీలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



## రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



## ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349






## అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతన్నలకు సీఎం భరోసా

# నేనున్నాను..

**అమరావతి, మార్చి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అకాల వర్షాలతో పంట దెబ్బతిన్న రైతన్నలను ఆదుకుంటామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రైతన్నలు అధైర్యపడొద్దని.. అండగా ఉంటామని భరోసా కల్పించారు. అకాల వర్షాలతో పంట నష్టంపై సీఎం తన క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఈరోజు(శుక్రవారం) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.

**పంట నష్టంపై రెండో రోజూ సీఎం సమీక్ష..**

అకాల వర్షాలతో సంభవించిన పంట నష్టంపై వరుసగా రెండో రోజూ సీఎం సమీక్షించారు. భారీ గాలులు, అకాల వర్షాలు, వడగళ్లతో దెబ్బతిన్న పంటల వివరాలను తెలుసుకున్నారు. 12 జిల్లాల్లోని 42 మండలాల్లో 4,840 హెక్టార్లలో మొక్కజొన్న, 1,534 హెక్టార్లలో వరి, 310 హెక్టార్లలో మినుము పంటలకు నష్టం వాటిల్లిందని అధికారులు వివరించారు. వీటి విలువ రూ.40 కోట్లుగా అధికారులు తేల్చారు. 9 జిల్లాల్లో 48 మండలాల్లో 1,301 హెక్టార్లలో అరటి, బొప్పాయి, మిరప, కూరగాయలు, మామిడి, ఆరెంజ్, నిమ్మ పంటలు దెబ్బతినట్లు అధికారులు వెల్లడించారు. ఉద్యాన పంటల నష్టం విలువ రూ.22.68 కోట్లుగా అంచనా వేశారు.

**ఎల్పీజీ సరఫరాపై సీఎం చంద్రబాబు సమీక్ష..**

అలాగే, ఎల్పీజీ సరఫరాపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. భవిష్యత్తులో గ్యాస్ సిలిండర్ల సమస్య తలెత్తకుండా వ్యవస్థను తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. ఇండక్షన్ స్టవ్‌లు, పీఎన్జీ, ఈవీ వంటి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇరాన్ -- ఇజ్రాయల్ యుద్ధంతో గ్లోబల్ సప్లయ్ చైన్ దెబ్బతినక ముందే అప్రమత్తం కావాలని సూచించారు. ఫర్టిలైజర్లు, పెట్రోల్, డీజిల్ లోటు రాకుండా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాలు, విద్యాసంస్థలు, ఆలయాలకు ఎల్పీజీ సరఫరాలో ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

**సీఎం చంద్రబాబుకు సబ్కా ప్రతినిధుల ధన్యవాదాలు..**

సీఎం చంద్రబాబుకు సబ్కా ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ఉగాది కానుకగా తాము సైతం ఊహించని విధంగా సూక్ష్మ, చిన్న మధ్యతరగతి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారని హర్షం వ్యక్తం చేశారు. సుదీర్ఘంగా ఎదురు చూస్తున్న 2021 వివిధ మున్సిపాలిటీలలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేయడంపై సబ్కా మనస్ఫూర్తిగా స్వాగతిస్తోందని అన్నారు. అలాగే రోడ్ల పనులు చేసిన వారికి, డీఎంఎఫ్, ఎస్డీఎంఎఫ్, వివిధ రాష్ట్రాల్లో పనులు చేసిన వారికి బిల్లులు విడుదల చేశారని తెలిపారు. ప్రభుత్వానికి ఉన్న ఆర్థిక సవాళ్లలో సైతం ఉగాది పండుగ సందర్భంగా నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రికి, మంత్రులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా బిల్లులు రాని కాంట్రాక్టర్లకు సైతం ఈ ఆర్థిక సంవత్సరంలోనే నిధులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఉగాది కానుక ఇచ్చినందుకుగానూ థాంక్యూ సీఎం సార్ అంటూ సబ్కా ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.



## ప్రీమియం పెట్రోల్ ధర

# రూ.2.35 పెంపు

**న్యూఢిల్లీ, మార్చి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావం ప్రపంచ ఇంధన మార్కెట్‌పై పడుతోంది. తాజాగా ప్రీమియం పెట్రోల్ ధర లీటరుకు రూ.2.35 పెరిగింది. దేశవ్యాప్తంగా వీటి ధరలను పెంచినట్టు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు శుక్రవారంనాడు ప్రకటించాయి. తక్షణం పెంచిన ధరలు అమల్లోకి వచ్చాయి.

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) 'స్పీడ్', హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) 'పవర్', ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) ' పెట్రోల్ ధరలు ఆయా ప్రాంతాలను బట్టి లీటరుకు రూ.2.09 నుంచి రూ2.35 వరకూ పెరిగాయి. అయితే ప్రస్తుతానికి సాధారణ పెట్రోల్ ధరలు మాత్రం యథాతథంగానే ఉన్నాయి. మెరుగైన ఇంజన్ పనితీరు, మైలేజ్ కోసం వాహనాల్లో ప్రీమియం పెట్రోల్ వాడుతుంటారు.

2 లో

## ఘోర రోడ్డు ప్రమాదం.




**చెన్నై, మార్చి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రోడ్డుపై వెళుతున్న ఇతర వాహనాలను ఢీకొట్టిన ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మరి కొంతమంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ సంఘటన సేలం జిల్లాలో గురువారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గురువారం ఉదయం ఓ ఆర్టీసీ బస్సు కోయంబత్తూరు నుంచి సేలం బయలు దేరింది. బస్సు ఉత్తమ శోలపురం దగ్గర హైవేపై వెళుతుండగా అదుపుతప్పింది. డివైడర్‌ను దాటుకుని అవతలి వైపు రోడ్డుపైకి దూసుకెళ్లింది. ఆ రోడ్డుపై వెళుతున్న ఓ బైక్‌తో పాటు టెంపోను ఢీకొట్టింది. బైక్, టెంపో నుజ్జునుజ్జయ్యాయి. బైకుపై ప్రయాణిస్తున్న ఓ మహిళతో పాటు ఆమె కూతురు అక్కడికక్కడే మరణించారు. ఇక.. టెంపోలో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిలో 11 నెలల చంటిపాప కూడా ఉండటం విషాదకరం. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ సభ్యులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు మొదలు పెట్టారు. గాయపడినవారిని చికిత్స కోసం దగ్గరలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అతివేగం కారణంగానే బస్సు అదుపుతప్పి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై సీనియర్ పోలీస్ అధికారి ఒకరు మాట్లాడుతూ.. 'ప్రమాదానికి సంబంధించి పూర్తి దర్యాప్తు జరుగుతోంది. దర్యాప్తు ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటాం' అని అన్నారు.

## దేవుడి సాక్షిగా నేను రాసినవన్నీ నిజాలే..

# వైఎస్ విజయలక్ష్మి షాకింగ్ కామెంట్స్

**అమరావతి, మార్చి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కుటుంబ ఆస్తులపై దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డి సతీమణి విజయలక్ష్మి కీలక వ్యాఖ్యలు చేశారు. 2009లో వైఎస్ఆర్ మరణం వరకున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులేనని స్పష్టం చేశారు. ఆస్తుల పంపకం ఎప్పుడూ జరగలేదని ఆమె క్లారిటీ ఇచ్చారు. అన్ని ఆస్తులను నలుగురు మనుమళ్లకు సమానంగా పంచాలనేదే వైఎస్ఆర్ ఉద్దేశమని, ఇది ఆయన ఆదేశం కూడా అని స్పష్టం చేశారు. తమ దగ్గరి వాళ్లందరికీ తెలిసిన వాస్తవమిదని విజయలక్ష్మి అన్నారు. ఎంఓయూలో వైఎస్.షర్మిలకు రాసిన ప్రతీ ఆస్తి న్యాయంగా ఆమెకు చెందాల్సినవేనని తెలిపారు. అందుకే వైసీపీ అధినేత, తన కుమారుడు జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ఎంఓయూ రాశారని ప్రస్తావించారు. నిజానికి తనకు తక్కువే రాశారని, సరస్వతి సిమెంట్‌తో సహా ఎంఓయూలో లేని యెలహంక ల్యాండ్ కూడా షర్మిలదేనని చెప్పుకొచ్చారు. జగన్ ఇచ్చానని చెబుతున్న నగదు షర్మిల వాటాకు ఇచ్చిన డెవిడెండ్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఆస్తుల విషయంలో జగన్ తన మేనల్లుడికి, మేనకోడలికి ఇప్పటివరకు అన్యాయం చేశారని చెప్పుకొచ్చారు. ఎప్పటికైనా తనకు న్యాయం చేస్తారని జగన్ తల్లిగా ఆశిస్తున్నానని అన్నారు.



ఇప్పటివరకూ ఆస్తుల పంపకం ఎప్పుడూ జరగలేదని విజయలక్ష్మి క్లారిటీ ఇచ్చారు. ఇప్పుడు చదువుతున్న షర్మిల ఆస్తుల లాంటివి వైఎస్సార్ జగన్‌కు కూడా ఇచ్చారని తెలిపారు. అది ఆస్తి పంపకం కాదని అన్నారు. నిజమేమిటో దేవుడికి, తన కొడుక్కి మాత్రమే తెలుసని చెప్పుకొచ్చారు. తమ ఆస్తులపై గోబెల్స్ ప్రచారం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. మీరు ఎంత కాదన్నా దేవుడే న్యాయం చేస్తారని తెలిపారు. తమ ఆస్తులపై అసత్యాల ప్రచారం మానుకోవాలని వైఎస్ఆర్ భార్యగా చేతులు జోడించి అడుగుతున్నానని అన్నారు. మళ్లీ మళ్లీ మీడియాలో ప్రస్తావించొద్దని వేడుకుంటున్నానని వైఎస్ విజయలక్ష్మి చెప్పారు.



# గ్యాస్ కొరత లేదు:

## మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి, మార్చి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదని ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరాపై ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. ప్రజల్లో

2 లో

## 'హిందూ ధర్మ రక్ష' అంటూ ప్రకటనలు హాస్యాస్పదం.. జగన్‌పై మంత్రి ఫైర్



**అమరావతి, మార్చి 20 క్రైమ్ కౌంటర్ న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 'హిందూ ధర్మాన్ని భక్షించే వారే 'హిందూ ధర్మ రక్ష' అని సాక్షి పత్రికలో ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదం' అని వ్యాఖ్యానించారు. పండుగల సమయంలో ప్రజలందరికీ మేలు జరగాలని కోరుకోకుండా.. కేవలం జగన్ బాగుండాలని మాత్రమే కోరుకోవడమే వైసీపీ నైజమని ఆరోపించారు. గత ఐదేళ్లలో హిందూ సంప్రదాయాలను గౌరవించిన దాఖలాలు లేవని, కల్తీ నెయ్యితో లడ్డూ తయారీ ద్వారా భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మంత్రి ఆరోపించారు.

జగన్ ఆలయాలకు వెళ్లకుండా ఇంట్లోనే సెట్టింగ్‌లు వేసి పూజలు

2 లో

## అలర్ట్.. ఈ జిల్లాలో పిడుగులతో కూడిన భారీ వర్షాలు

**అమరావతి, మార్చి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో వర్షాలపై వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఉత్తరాంధ్ర తీరప్రాంతం, పశ్చిమ–మధ్య బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, దీనికి తోడు కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల మీదుగా ద్రోణి విస్తరించిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.

ఈ వాతావరణ పరిస్థితుల ప్రభావంతో రేపు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ



# ప్రీమియం పెట్రోల్ ధర రూ.2.35 పెంపు

ఇండస్ట్రియల్ డీజిల్ ధర 25 శాతం పెంపు

మరోవైపు, ఇండస్ట్రియల్ డీజిల్ ధరలను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ భారీగా పెంచింది. ఇండస్ట్రియల్ డీజిల్ ధరను 25 శాతం పెంచింది. దీంతో లీటర్ ధర రూ.22 చొప్పున పెరిగింది. ప్రస్తుతం ఉన్న రూ.87.57 నుంచి రూ.109.59కి ఇది పెరిగింది. ఇండస్ట్రియల్ డీజిల్‌ను విద్యుత్ అంతరాయాల సమయంలో జనరేటర్లపై నడిచే కర్మాగారాలు, షాపింగ్ మాల్స్, బుల్డోజర్లు, భారీ యంత్రాల్లో వాడుతుంటారు. వీటి ధరలు పెరగడం వల్ల కంపెనీల ఖర్చు పెరిగి వినియోగదారునిపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది.

# 'హిందూ ధర్మ రక్ష' అంటూ ప్రకటనలు హాస్యాస్పదం.. జగన్‌పై మంత్రి ఫైర్

చేస్తున్నట్లు నటించడం అలవాటుగా మారిందని మంత్రి విమర్శించారు. అబ్దుల్ కలాం వంటి మహానుభావులు సంప్రదాయాలను గౌరవించి డిక్లరేషన్ ఇచ్చారని.. కానీ జగన్ ఎప్పుడూ ఆ పని చేయలేదన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, యువత ఉపాధి విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. వైసీపీ హయాంలో గ్రాడ్యుయేట్ నిరుద్యోగం 24 శాతానికి చేరి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు.

గత 20 నెలల్లో 6,28,347 ఉద్యోగ అవకాశాలు కల్పించి దేశంలోనే ఏపీ రికార్డు సృష్టించిందని మంత్రి అన్నారు. ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని చెప్పారు. 2026 ఫిబ్రవరి 28 నుంచి దివ్యాంగులకు సిటీ బస్సులు, పల్లె వెలుగు బస్సుల్లో ఉచితం ప్రయాణం.. ఇతర బస్సుల్లో 50 శాతం రాయితీ అమలు చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3,000 నుంచి రూ.6,000కు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

రంజాన్ సందర్భంగా మౌజన్లకు రూ.45 కోట్లు తక్షణమే అకౌంట్లలో విడుదల చేశామని మంత్రి వెల్లడించారు. పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇప్పటివరకు మూడు విడతలుగా 26,149 మందికి రూ.1,943 కోట్లు చెల్లించామని వివరించారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ... అల్లా దయతో అందరి జీవితాల్లో సంతోషాలు వెల్లివిరియాలని మంత్రి పార్థసారథి ఆకాంక్షించారు.

# గ్యాస్ కొరత లేదు: మంత్రి నాదెండ్ల మనోహర్

అపోహలు, ఆందోళనలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గృహ అవసరాల కోసం ఉద్దేశించిన వంట గ్యాస్ ఎక్కడా కొరత లేదని మంత్రి తెలిపారు. గ్యాస్ నిల్వలు సరిపడా ఉన్నాయని ఆయిల్ కంపెనీలు కూడా తెలియజేశాయని చెప్పారు. అయితే గ్యాస్‌ను పక్కదారి పట్టించడం, అక్రమంగా వాణిజ్య అవసరాలకు మళ్లించడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించాల్సిందిగా సూచించారు. జిల్లాల్లో గ్యాస్ ఏజెన్సీలు, డిస్ట్రిబ్యూటర్ల వద్ద బుకింగ్స్, డెలివరీలు, పెండింగ్ అంశాలను నిరంతరం సమీక్షించాలని జాయింట్ కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అనుమానాస్పద లావాదేవీలు లేదా సరఫరాలో అక్రమాలు గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

మంత్రి మాట్లాడుతూ.. గ్యాస్ కొరతపై ప్రభుత్వం పూర్తిగా దృష్టి సారించిందన్నారు. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యామ్నాయ మార్గాలను కూడా అన్వేషిస్తున్నామని చెప్పారు. ఈ నెల 21న రావాల్సిన గ్యాస్ నౌక 25న చేరుతుందని కేంద్రం సమాచారం ఇచ్చిందని వెల్లడించారు. ప్రజలు అపోహలకు లోనుకాకుండా అవసరమైనంత మేరకే గ్యాస్ బుక్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధికంగా బుకింగ్స్ చేస్తే ఇతరులకు ఇబ్బందులు తలెత్తుతాయని హెచ్చరించారు. గ్యాస్ బుకింగ్స్ ఆన్‌లైన్ ద్వారానే చేయాలని, ఓటీపీ వచ్చిన తర్వాతే బుకింగ్ ఖరారవుతుందని తెలిపారు.

బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే మీడియా కథనాల ఆధారంగా నిఘా పెంచినట్లు చెప్పారు. గృహ అవసరాల గ్యాస్‌ను వాణిజ్య అవసరాలకు మళ్లించే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అదేవిధంగా, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అర్బన్ ప్రాంతాల్లో పైప్డ్ గ్యాస్ విధానంపై పని జరుగుతోందని వెల్లడించారు. హోటల్స్, రెస్టారెంట్ల ప్రతినిధులతో త్వరలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ముందుగా పాఠశాల హాస్టల్స్, ఆసుపత్రులకు గ్యాస్ సరఫరా ప్రాధాన్యంగా ఇస్తామని చెప్పారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కేంద్రం కిరోసిన్ సరఫరాను కూడా అనుమతించిందని, అవసరమైతే రాష్ట్రంలో మళ్లీ వినియోగంలోకి తీసుకురానున్నట్లు మంత్రి వెల్లడించారు.

# అలర్ట్.. ఈ జిల్లాలో పిడుగులతో కూడిన భారీ వర్షాలు

గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

అదేవిధంగా పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కూడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. ఎల్లుండి విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో మళ్లీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించారు. పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. ఉరుములు, మెరుపులు ఉన్న సమయంలో పొలాల్లో ఉండకూడదని హెచ్చరించారు. అలాగే ప్రజలు చెట్ల కింద నిలబడకూడదని, అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేశారు.

# అగ్ని బాధిత కుటుంబాలకు రెడ్ క్రాస్ సహాయం





**చీరాల, మార్చి 20 (ప్రజా క్షేత్రం):** పట్టణ పరిధిలోని గొల్లపాలెం సచివాలయం సమీపంలో కుందేరు వెంబడి తాత్కాలిక నివాసాల్లో ఉంటున్న నక్కల కులస్తుల ఏడు కుటుంబాలు గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయాయి. ఈ సమాచారం అందుకున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చీరాల సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ వెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు అత్యవసర సహాయం అందించింది. మొత్తం 40 రకాల వంట సామాగ్రి, టార్పాలిన్ పట్టాలు, పెద్ద సైజు దుప్పట్లు పంపిణీ చేసినట్లు చైర్మన్ బూదరాజు శశి కిరణ్ తెలిపారు. రెడ్ క్రాస్ ప్రతినిధులు బాధిత కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, విపత్తుల సమయంలో అండగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అవసరమైతే మరింత సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రమాద సమాచారాన్ని అందించిన భగవాన్ దాస్‌ను రెడ్ క్రాస్ అభినందించింది. అలాగే తక్షణ సహాయం అందించినందుకు రెడ్ క్రాస్ సంస్థకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి జి.ఏ.వి. ప్రసాద్, జిల్లా యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ మన్నారాయణ, డి.బి.ఆర్.సి ఏరియా కోఆర్డినేటర్ వి. భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా ప్రతినిధులకు ఉచిత వైద్య శిబిరం -24న బాపట్లలో నిర్వహణ

## బాపట్ల జిల్లా కలెక్టర్



**బాపట్ల, మార్చి 20 (క్రైమ్ కౌంటర్):** మీడియా ప్రతినిధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ నెల 24వ తేదీన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు.

జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారధి ఆధ్వర్యంలో, డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్. విజయమ్మ అధ్యక్షతన మంగళవారం ఉదయం 8.30 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

జిల్లాలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులకు ఈ శిబిరంలో ఉచితంగా వైద్య సేవలు అందించబడతాయి. వివిధ విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వనున్నారు.

ఈ కార్యక్రమానికి హాజరయ్యే మీడియా ప్రతినిధులు తప్పనిసరిగా ఆధార్ కార్డు లేదా దాని జిరాక్స్ ప్రతిని వెంట తీసుకురావాలని సూచించారు.

ఈ అవకాశాన్ని మీడియా ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

# రంజాన్ సందర్భంగా జిల్లాలో పటిష్ట పోలీస్ బందోబస్తు

## ఉమామహేశ్వరావు జిల్లా ఎస్పీ



**బాపట్ల, మార్చి 20 (క్రైమ్ కౌంటర్):** ప్రశాంతమైన వాతావరణంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ జరుపుకునేందుకు జిల్లాలో తగిన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, రంజాన్ ఉపవాసాలు ముగించుకుని మార్చి 21న శనివారం జరగనున్న ఈద్ ఉల్ ఫితర్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని మసీదులు, ఈద్గాహ్‌ల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకునేలా ముందస్తు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, నిఘా కోసం సీసీ కెమెరాలతో పాటు డ్రోన్‌లను వినియోగిస్తున్నామని తెలిపారు. సోషల్ మీడియా వేదికలపై కూడా కట్టుదిట్టమైన నిఘా ఉంచినట్లు పేర్కొన్నారు.

ఎవరైనా కులమత వైషమ్యాలను రెచ్చగొట్టే విధంగా వదంతులు వ్యాప్తి చేస్తే సంబంధిత వ్యక్తులు, గ్రూప్ నిర్వాహకులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సర్వమత సమ్మేళనమైన భారతదేశంలో ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలు పాటించాలని ప్రజలకు సూచించారు.

ఈ రంజాన్ పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షిస్తూ, జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులతో పాటు పోలీస్ సిబ్బందికి కూడా ఎస్పీ ఈద్ ఉల్ ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా కోటకొండ ఆంజనేయస్వామి తిరుణాల,!!



**పెద్దవడుగూరు, మార్చి 20 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండల పరిధిలోని గోపురాజుపల్లి సమీపంలో వెలసిన కోటకొండ ఆంజనేయస్వామి తిరుణాల ఉగాది పండుగ రోజు జరుపుకుంటారు అందులో బాంగనే ఈ ఏడాది కూడా ఉగాది పండుగ పురస్కరించుకొని ఆంజనేయ స్వామి తిరుణాలను చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి మరియు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు ఆంజనేయస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామని అన్నారు అలాగే ప్రతి ఒక్క భక్తాదులు కూడా దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు ఈ సందర్భంగా ప్రత్యేకమైన కొత్త ఎద్దులతో ఆంజనేయస్వామి గుడి చుట్టూ ప్రదర్శనలు నిర్వహించారు అలాగే



రాతిదూలం కూడా నిర్వహించారు ఆయన వెంట తెలుగుదేశం పార్టీ మండల నాయకులు రాజు చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి కాల్వ చైర్మన్ రాజారెడ్డి టిడిపి సీనియర్ నాయకులు కేశవరెడ్డి బాల్రెడ్డి మండల కన్వీనర్ నాగేశ్వర్రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి సభ్యులు లచ్చుప్ప మరియు ఇతర సభ్యులు పాల్గొన్నా

క్రైం కౌంటర్ గుంటూరు

# మానవత్వం చాటుకున్న గంగారావు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** కులం లేదు, మతం లేదు, వర్గం లేదు, అనే కూటమి నినాదంతో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పీఫోర్ పథకంలో భాగంగా (ఉన్నవారు లేనివారికి పెట్టాలనే సంకల్పంతో) చంద్రబాబు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆశయాలను కొనసాగిస్తూ పల్నాడు జిల్లా పెదకూరపాడు గ్రామంలోని మైనారిటీ వర్గానికి చెందిన అహ్మద్ షరీఫ్ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతుంటే ఆయనకి పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు శుక్రవారం 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు . అంతేకాకుండా ఇటీవల పెదకూరపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలోని తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ పిల్లలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. విలేకరుల ద్వారా విషయం తెలుసుకున్న అతను వెంటనే స్పందించి సహాయం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** అమరావతి మండలంలోని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పంపిణీ చేశారు. అమరావతి మండలం నరుకుళ్ళపాడులో జరిగిన కార్యక్రమంలో మొత్తం 21 మంది లబ్ధిదారులకు రూ. 12,59,675 విలువైన చెక్కులను ఎమ్మెల్యే శుక్రవారం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్న పేద కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కష్టకాలంలో అనారోగ్యం బారిన పడి అప్పులు చేసి చికిత్స పొందిన ప్రజలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అండగా నిలుస్తున్నారని తెలిపారు. సిఎంఆర్ఎఫ్ ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం పేదల జీవితాల్లో ఆశాకిరణంగా మారుతుందని అన్నారు. ముఖ్యమంత్రి చేయూతతో లబ్ధిదారులు మెరుగైన వైద్యం పొందుతూ త్వరగా నాకు కోలుకుని ఆరోగ్యంగా జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల అధ్యక్షులు మంచినేని రాజా, నెమలికల నాయకులు రామ్మోహన్, వైకుంటపురం నాయకులు శ్రీనివాస్, కన్యధార వసంతరావు, అమర్, చౌరయ్య, కామిరెడ్డి నవీన్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# 26 వేల కోట్లతో శాశ్వతం నీటి సమస్య పరిష్కారం: చీఫ్ విప్ జీవి, ఎంపీ లావు.- జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటి కొళాయి

- వేలకోట్లు దోచుకున్న వైసీపీ
- అభివృద్ధిలో దూసుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వం
- పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన చీఫ్ విప్ జీవి,ఎంపీ లావు.





**క్రైమ్ కౌంటర్ : వినుకొండ ( రూరల్ )-** రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు జల జీవన్ మిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 26 వేల కోట్లు ఖర్చు చేస్తుందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు తెలిపారు. ఈపూరు మండలంలోని పలు గ్రామాల్లో పూర్తిచేసిన అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు. అనంతరం చిట్టాపురం గ్రామంలో రాజ్యసభ సభ్యులు కృష్ణయ్య కేటాయించిన 20 లక్షలు నిధులు ద్వారా నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాళ్లను వారు ప్రారంభించి అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఇంటింటికి త్రాగునీటి కుళాయి ఏర్పాటు చేసి సురక్షితమైన త్రాగునీరు అందిస్తామని తెలిపారు. జల జీవన్ మిషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి కులాయి కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుందని, దానిలో భాగంగానే పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి కులాయి ఏర్పాటు చేసి స్వచ్ఛమైన త్రాగునీరందించడం జరుగుతుందని, ఏడాదిలో పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గ్రామ సీమలను అభివృద్ధి చేసే బాధ్యత సీఎం చంద్రబాబు నాయుడు పంచాయతీరాజ్ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ కు అప్పగించగా 4500 కోట్లతో 3000 గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి లో దూసుకుపోతుందన్నారు. 23లక్షల కోట్లు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని,దీని ద్వారా 25 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయన్నారు. గత వైసిపి దోపిడి పాలనతో ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయని, మద్యం,ఇసుక లాంటి కుంభకోణాలతో రాష్ట్రాన్ని లూటీ చేయటం వలన పాలించే అర్హత వారికి లేదని ప్రజలు వైసీపీని తరిమికొట్టారన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసి,సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. వైసీపీ పాలనలో రైతులను నట్టేట ముంచారని,ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 1600 కోట్ల రూపాయలను ధాన్యం రైతులకు చెల్లించడం జరిగిందన్నారు. రోడ్లు, డ్రైనేజీలు,త్రాగునీరు లాంటి పలు అభివృద్ధి పనులు చేపడుతూ గ్రామాల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులను కూటమి ప్రభుత్వం కల్పిస్తుందని వివరించారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి మండలంలోని గ్రామాల పెద్దలు,కూటమి నాయకులు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం

మండలంలోని గోపువారిపాలెం గ్రామంలో 32 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. అలాగే అదే గ్రామంలో 10 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. గుండె పల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. బొగ్గరం గ్రామంలో 1.40 కోట్లతో నిర్మించిన చిట్టాపురం - బొగ్గరం లింకు రోడ్డును ప్రారంభించారు. గోపువారిపాలెం గ్రామంలో సర్పంచ్ శ్రీనివాసరావు యువత ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నాయకుడు రజక వెంకటస్వామి మృతి

**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** క్రోసూరు గ్రామ ము నందు బిసి రజక కొలమకు చెందిన వెంకటస్వామి అనారోగ్యము వల్ల నా మరణించినాడు వయసు 78 సంవత్సరాలు ఈయనకు భార్య ఆడపిల్ల మరియు మగ పిల్లలు ఇద్దరు కలరు ఈయన 1983 నుండి టిడిపి లో క్రియాశీల సభ్యుడు కొనసాగుతున్నాడు రజిక సంగం మండల అధ్యక్షుడిగా మరియు బిసి టిడిపి తరఫున బూత్ కన్వీనర్ గా చేసినాడు ఈయన టిడిపి పార్టీకి లేని లోటు మంచి కార్యకర్తను పోగొట్టుకున్నామని పెదకూరపాడు నియోజవర్గం శాసనసభ్యులు అయినా భాష్యం ప్రవీణ్ గారు ఫోను ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించారు తన ప్రగాఢ సంతాపము తెలియజేశారు మండల నాయకులు వారిలో కాంద్రు కాశయ్య నల్లజాల కోటేశ్వరరావు మన్నెం శ్రీనివాసరావు అనుముల వెంకట్రాంరెడ్డి డాక్టర్ షరీఫ్ ఒరే రోశయ్య మన్నెం చంటి తదితరులు పాల్గొన్నారు

# చీరాలలో అగర్వాల్ కంటి ఆసుపత్రి ప్రారంభం



**చీరాల, మార్చి 20 (క్రైమ్ కౌంటర్):** చీరాల పట్టణం పొలిమేర రోడ్డులోని పులి ప్యాలెస్‌లో నూతనంగా నిర్మించిన డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కటింగ్ చేసి ఆసుపత్రిని ప్రారంభించి, అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. అలాగే కంటి వైద్య పరీక్షలు కూడా చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధర్మపత్ని బాలకొండమ్మ, చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ పాల్గొన్నారు. ఆసుపత్రి ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధునిక సదుపాయాలతో కూడిన ఈ కంటి ఆసుపత్రి ద్వారా స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కంటి సంబంధిత వ్యాధుల చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాచనపల్లి కల్పనా రెడ్డి, శ్రీకాంత్ మేక, టీడీపీ సీనియర్ నాయకుడు పులి వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు, వైద్యులు, పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాపట్లలో ఇరిగేషన్, డ్రైనేజీ వ్యవస్థలపై ఎమ్మెల్యే సమీక్ష



**బాపట్ల, మార్చి 20 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం సాగు మరియు మురుగునీటి పారుదల వ్యవస్థలను ప్రక్షాళన చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు స్పష్టం చేశారు. శుక్రవారం బాపట్ల పట్టణ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ (పి-4) కార్యాలయంలో ఇరిగేషన్ మరియు డ్రైనేజీ శాఖల అధికారులతో ఆయన కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులకు సాగునీరు సమృద్ధిగా అందేలా కాలువల శుద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పట్టణంలో మురుగునీటి సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ వ్యవస్థను సమగ్రంగా పునర్వ్యవస్థీకరించాలని సూచించారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పనుల అమలులో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో ఇరిగేషన్, మున్సిపల్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 26న రాష్ట్రస్థాయి బండలాగు పోటీలు.!!

### సమీసంలో పెద్దవడుగూరు,



**పెద్దవడుగూరు, మార్చి20 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** సమీపంలో వెలసిన వీరభద్ర స్వామి ఆలయ ప్రారంభోత్సవాన్ని పుర స్కరించుకుని ఆలయప్రాంగణంలో ఈనెల 26న రాష్ట్రస్థాయి బండలాగు పోటీలను నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సీనియర్ విభాగంలో చేపట్టే పోటీల్లో మొదటి బహుమతిగా రూ. లక్ష, ద్వితీయ బహుమతిగా రూ.80 వేలు, తృతీయ బహుమతిగా రూ.60వేలు మరో రెండు బహుమతులను కేటాయిం చినట్లు చెప్పారు.




## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన గంగారావు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు నేడు రంజాన్ పండుగ పురస్కరించుకొని పెదకూరపాడు నియోజకవర్గ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి కుటుంబంలో పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని, ప్రజలందరూ పై అల్లా దయ, ప్రేమ, కరుణ, కృప, సమాధానం, శాంతి, ప్రతి కుటుంబం పై ఉండాలని అందరూ అల్లా దయతో ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని అంతేకాక కూటమి ప్రభుత్వంపై అల్లా దయ ఉండాలని ఆయన మనస్ఫూర్తిగా కోరుకున్నారు .

## మందపాడు బండారుపల్లి రోడ్డు నిర్మించాలి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** తాడికొండ నియోజకవర్గం మందపాడు గ్రామం నుండి బండారుపల్లి వెళ్లే రోడ్డు కొంతమేర అధ్వానంగా తయారైందని చుట్టుపక్కల గ్రామాల మహిళలు వాహనదారులు తదితరులు శుక్రవారం తెలియజేశారు రాత్రులు ప్రయాణం చేయాలంటే నరకం కనబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి రోడ్డు నిర్మించవలసిందిగా వారు కోరారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –** రంజాన్ పర్వదినం సందర్భంగా పల్నాడు జిల్లా ముస్లిం సోదర, సోదరీమణులకు జిల్లా ఎస్పీ పండుగ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం అంతా నియమనిష్ఠలతో, కఠోరమైన ఉపవాసాలతో,దైవ ప్రార్ధనలతో గడపి,పేద వారికి సాయం చేస్తూ భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు ఈ పండుగ ను జరుపుకుంటారని త్యాగం,సేవానిరతి, పవిత్రతలకు ప్రతీకైన రంజాన్ పర్వదినం ఘనంగా జరుపుకోవాలని సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.అల్లాహ్ కృపతో ఈ రంజాన్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని రంజాన్(ఈద్ ఉల్ ఫితర్)సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేయడానికి భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు మసీదులకు రానున్న నేపథ్యంలో పోలీస్ సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ బందోబస్తు విధులు నిర్వహించాలని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ. బి. కృష్ణారావు పోలీసు అధికారులను ఆదేశించారు.

## తిరుణాల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** బెల్లంకొండ మండలం కందిపాడు గ్రామంలో జరిగిన వెంకటేశ్వర స్వామి వారి తిరునాళ్ళ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కల రామిరెడ్డి, పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కోటకొండ ఆంజనేయస్వామి తిరణాల,!!



**పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** తిరుణాల బందోబస్తు నిర్వహించిన పోలీసులు మండల పరిధిలోని కోటకొండ ఆంజనేయస్వామి తిరుణాల సందర్భంగా ఉగాది పండుగ పురస్కరించుకొని ఘనంగా కోటకొండ ఆంజనేయస్వామి ఉత్సవాలు జరిగా యిఈసందర్భంగా సిఐ రామసుబ్బయ్య పెద్దవడుగూరు ఎస్సై ఆంజనేయులు పెద్దపప్పూరు ఎస్సై రాజశేఖర్ మరియు ఇతర పోలీసులు బందోబస్తు నిర్వహించారు

## ముస్లిం సోదర సోదరీమణులు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన కొమ్మాలపాటి శ్రీధర్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా శ్రీధర్ శుభాకాంక్షలు (ఈద్ ముబారక్) తెలిపారు. రంజాన్ పండుగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక.. అని అన్నారు. అల్లాహ్ దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక.. అని అన్నారు. క్రమశిక్షణతో ఉండడం, ఐకమత్యంతో మెలగడం,ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని తెలిపారు. మనిషిలోని చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్.. అని పేర్కొన్నారు

## ఎమ్మెస్ఎంఈ సదస్సును జయప్రదం చేయండి నందిగాం ఆశీర్వాదం






**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అధ్యక్షతన ఈనెల 23వ తేదీ నియోజకవర్గ హెడ్ క్వార్టర్ పెదకూరపాడు గ్రామంలో నిర్వహించనున్న ఎంఎస్ఎం ఈ, మరియు నిరుద్యోగుల కొరకు జాబ్ మేళా సదస్సు జయప్రదం చేయాలని అచ్చంపేట తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం శుక్రవారం అన్నారు . ఈ సభకు రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాసరావు రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల శాఖ డైరెక్టర్ గుడిపూడి చిన్నరాజు మరియు అన్ని శాఖల బ్యాంకు అధికారులు తో సమావేశం ఉంటుందని పెదకూరపాడు నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగులు పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలి అనే ఆసక్తి ఉన్నవారు ఫర్టిలైజర్ షాపు, కిరాణా వాణిజ్య వర్తక వ్యాపారస్తులందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆశీర్వాదం కోరారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జెస్ బత్తుల శ్రీనివాసరావు, ఎడ్లపల్లి బుచ్చిబాబు, వెలుగు ఏపిఎం వెంకటరెడ్డి, మండల సమైక్య ప్రెసిడెంట్ సెక్రటరీ భూలక్ష్మి నాగేంద్రం వెలుగు సీసీలు, యానిమేటర్చు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ ను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు.

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –** మండలంలోని అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ కాంపౌండ్ లో ఉన్న సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ ను శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తనిఖీ వివరాలను పత్రికా ప్రకటన ద్వారా వ్యవసాయ శాఖ కార్యాలయ సిబ్బంది తెలిపారు.నేషనల్ మిషన్ నేచురల్ ఫార్మింగ్ 2025 -26 సంవత్సరాలలో భాగంగా జిల్లా టార్గెట్ 21-260 శాంపిల్స్ నిర్ణయించారు.ఇప్పటి వరకు18222 ఫైల్ శాంపిల్స్ ను తీసినట్లు తెలిపారు.సుమారు 85 శాతం మట్టి నమూనాల సాయిల్ శాంపిల్స్ తీశారని వీటిలో 4,124 ల్యాబ్ కి చేరాయని 624 సాయిల్ శాంపిల్స్ పరిశీలించటం జరిగిందని తెలిపారు.మిగిలిన మట్టి నమూనా



శాంపిల్స్ కూడా త్వరగా కంప్లీట్ చేయాలని ఎస్టిఎల్ ఏవో ల్యాబ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నరస రావుపేట సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కేవీ. శ్రీనివాసరావు, ఎస్టిఎల్ ల్యాబ్ వ్యవసాయ అధికారి పీ.యాకోబు ఏఈఓ.నాగేశ్వరావు, బ్రహ్మయ్య మరియు వి ఏ ఏ.ఎం.మాధవి శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

క్రైం కౌంటర్ ప్రకాశం



# ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు...

వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్,



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ..మార్కాపురం జిల్లా....** ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు అని వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ అల్లా కృప కటాక్షాలతో ఈ రంజాన్ పండుగ ప్రతి ఒక్క ముస్లిం కుటుంబాలలో వెలుగులు నింపాలని అభిలసించారు.వైసీపీ ప్రభుత్వం ప్రతి ఒక్కరి అభివృద్ధికి తోడ్పడిందని పేర్కొన్నారు.వైసిపి ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేసిందని తెలిపారు. ప్రతి ఒక్క ముస్లిం కుటుంబ సమేతంగా ఆనందకరమైన వాతావరణంలో రంజాన్ పండుగ చేసుకొని అల్లాహ్ దయ కృపా కటాక్షాలు పొందాలని అయన ఆకాంక్షించారు.....

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన.. షేక్ కాజా నాయబ్ రసూల్ (పామూరు మండల కో ఆప్షన్స్ సభ్యులు)



**పామూరు,మార్చి 20 , క్రైం కౌంటర్** రంజాన్ పండుగ సందర్భంగా సమస్త మానవాళి ఆయురారోగ్య, అష్టైశ్వర్య, శాంతి, క్రాంతి తో, సుభిక్షంగా వర్ధిల్లాలని పామూరు మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా నాయక్ రసూల్ ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ ఈదుల్ ఫిత్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మహా పర్వదినం రోజు ప్రతి ఒక్కరు జకాత్, ఫిత్ర, తరవీ నమాజ్., ఖురాన్ సందేశాలను విధిగా పాటించడం వలన సమసమాజ స్థాపన జరుగుతుందన్నారు. ప్రతి వారు సౌభ్రాతృత్వంతో, పరస్పర సహకార, సమన్వయములతో రంజాన్ పండుగను జరుపుకోవాలన్నారు. ఈ పండుగ ఆంధ్రప్రదేశ్ ను విద్యా, వైద్య, శాస్త్ర,సాంకేతిక సాంస్కృతిక, ఆర్థిక రంగాల్లో అభ్యున్నతి సాధించేలా, అపార కరుణామయుడు, దీనజన బాంధవుడు అయిన అల్లాహ్ ను అత్యంత నిష్ట గరిష్టలతో ప్రార్థిస్తున్నట్లు వారు తెలియజేశారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన.. గట్ల విజయభాస్కర్ రెడ్డి (వైసిపి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి)



**పామూరు,మార్చి 20 , క్రైం కౌంటర్** రంజాన్ పండుగ సందర్భంగా సమస్త మానవాళి ఆయురారోగ్య, అష్టైశ్వర్య, శాంతి, క్రాంతి తో, సుభిక్షంగా వర్ధిల్లాలని వైయస్సార్ పార్టీ రాష్ట్ర లిమిటెడ్ కార్యదర్శి గట్ల విజయభాస్కర్ రెడ్డి ఆకాంక్షించారు.పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ ఈదుల్ ఫిత్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మహా పర్వదినం రోజు ప్రతి ఒక్కరు జకాత్, ఫిత్ర, తరవీ నమాజ్., ఖురాన్ సందేశాలను విధిగా పాటించడం వలన సమసమాజ స్థాపన జరుగుతుందన్నారు. ప్రతి వారు సౌభ్రాతృత్వంతో, పరస్పర సహకార, సమన్వయములతో రంజాన్ పండుగను జరుపుకోవాలన్నారు. ఈ పండుగ ఆంధ్రప్రదేశ్ ను విద్యా, వైద్య, శాస్త్ర,సాంకేతిక సాంస్కృతిక, ఆర్థిక రంగాల్లో అభ్యున్నతి సాధించేలా, అపార కరుణామయుడు, దీనజన బాంధవుడు అయిన అల్లాహ్ ను అత్యంత నిష్ట గరిష్టలతో ప్రార్థిస్తున్నట్లు వారు తెలియజేశారు.

# రంజాన్ పండుగ సందర్భంగా శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించిన , మార్కాపురం జిల్లా పోలీసులు

**క్రైమ్ కౌంటర్ న్యూస్ ...మార్కాపురం జిల్లా...**రంజాన్ పండుగ సందర్భంగా శాంతి భద్రతలు, సామరస్య వాతావరణం నెలకొల్పేందుకు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు, మార్కాపురం కంభం మండల పోలీసులు ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పండుగ వేళ ప్రజలు శాంతియుతంగా వేడుకలు నిర్వహించుకోవాలని, ఎలాంటి అపోహలు, వివాదాలు తలెత్తకుండా పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. మత పెద్దలు కూడా పోలీసులకు సహకరిస్తూ సమాజంలో శాంతి, సౌహార్దం నెలకొల్పేందుకు కృషి చేయాలని అధికారులు కోరారు.

పండుగ రోజుల్లో ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, ప్రజల సౌకర్యాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజలందరూ శాంతి, సహనం పాటిస్తూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని పోలీసులు ఆకాంక్షించారు.....




## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన.. బోయల్ల నారాయణరెడ్డి, షేక్ షంషూర్




**పామూరు,మార్చి 20 , క్రైం కౌంటర్** రంజాన్ పండుగ సందర్భంగా సమస్త మానవాళి ఆయురారోగ్య, అష్టైశ్వర్య, శాంతి, క్రాంతి తో, సుభిక్షంగా వర్ధిల్లాలని టిడిపి సీనియర్ నాయకులు సి ఎస్ పురం సింగిల్ మాజీ విండో చైర్మన్ బోయల్ల నారాయణరెడ్డి (బి ఎన్ ఆర్), టిడిపి సీనియర్ నాయకులు షేక్ షంషూర్ లు ఆకాంక్షించారు.పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ ఈదుల్ ఫిత్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మహా పర్వదినం రోజు ప్రతి ఒక్కరు జకాత్, ఫిత్ర, తరవీ నమాజ్., ఖురాన్ సందేశాలను విధిగా పాటించడం వలన సమసమాజ స్థాపన జరుగుతుందన్నారు. ప్రతి వారు సౌభ్రాతృత్వంతో, పరస్పర సహకార, సమన్వయములతో రంజాన్ పండుగను జరుపుకోవాలన్నారు. ఈ పండుగ ఆంధ్రప్రదేశ్ ను విద్యా, వైద్య, శాస్త్ర,సాంకేతిక సాంస్కృతిక, ఆర్థిక రంగాల్లో అభ్యున్నతి సాధించేలా, అపార కరుణామయుడు, దీనజన బాంధవుడు అయిన అల్లాహ్ ను అత్యంత నిష్ట గరిష్టలతో ప్రార్థిస్తున్నట్లు వారు తెలియజేశారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన.. షేక్ షబ్బీర్ (బజాజ్ షోరూం మేనేజర్)



**పామూరు, మార్చి 20, క్రైం కౌంటర్** రంజాన్ పర్వదినం సందర్భంగా పామూరు పట్టణ బజాజ్ షోరూం మేనేజర్ షేక్ షబ్బీర్ పాముర మండలం ముస్లిం సోదరులకు, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు. ప్రేమ, దయ, సహనం, సేవ, శాంతి అల్లా యొక్క ఆచరణ మార్గాలని, అల్లా చూపిన మార్గాన్ని ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు అనుసరించాలని కోరారు. అల్లా ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరారు. రంజాన్ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు పూర్తిచేసుకుని ఈద్–ఉల్–ఫితర్ జరుపుకుంటున్న ముస్లిం లందరికీ ఆ అల్లా చల్లని దీవెనలు ఉండాలని, రంజాన్ పండుగను కుటుంబ సమేతంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన.. బొల్లా నరసింహారావు (పామూరు మండలం టిడిపి అధ్యక్షులు)



**పామూరు, మార్చి 20, క్రైం కౌంటర్** రంజాన్ పర్వదినం సందర్భంగా పామూరు మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహారావు పాముర మండలం ముస్లిం సోదరులకు, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు. ప్రేమ, దయ, సహనం, సేవ, శాంతి అల్లా యొక్క ఆచరణ మార్గాలని, అల్లా చూపిన మార్గాన్ని ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు అనుసరించాలని కోరారు. అల్లా ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరారు.రంజాన్ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు పూర్తిచేసుకుని ఈద్–ఉల్–ఫితర్ జరుపుకుంటున్న ముస్లిం లందరికీ ఆ అల్లా చల్లని దీవెనలు ఉండాలని, రంజాన్ పండుగను కుటుంబ సమేతంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

## హుస్సేన్ రావు అండ్ సన్స్ మిల్క్ డైరీని ప్రారంభించిన దారపనేని



**పామూరు, మార్చి 20, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని మోపాడు బంగ్లా, గంగా నగర్ లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు దివంగత మోరుబోయిన హుస్సేన్ రావు ప్రధమ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుమారులు ఆదిత్య కిషోర్, జై కిరణ్ లు హుస్సేన్ రావు అండ్ సన్స్ మిల్క్ డైరీ ని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ పాడి రైతుల సౌకర్యార్థం మిల్క్ డైరీ ని స్థాపించడం హర్షించదగ్గ పరిణామం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరీ నిర్వాహకులు ఆదిత్య కిషోర్, జై కిరణ్, మోపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, మట్లే రాహుల్ యాదవ్, మిరియం సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లపై అధికారులకు సూచనలు

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,కందుకూరు ఎంపీడీవో కార్యాలయంలో... పి 4( పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్నర్ షిప్) బ్లాక్ ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారంఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది విధులు, వారి పనితీరును పరిశీలించారు. గ్రామాల వారీగా ఎంతమంది పేదలను గుర్తించారు, ఏయే సమస్యలపై వివరాలు సేకరించారు, ఈ ఏడాది కాలంలో తయారుచేసిన రిపోర్టులు... తదితర అంశాలను సమీక్ష చేశారు. గ్రామాలలో జీవనాధారం లేని నిరుపేదలతో పాటు తల్లిదండ్రులు లేని పిల్లలు, ఒంటరి వృద్ధుల సమాచారాన్ని పూర్తిగా సేకరించాలనిఆదేశించారు. వారికి ప్రభుత్వం, దాతల ద్వారా సహాయం అందేటట్లుగా పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలు కోరుకుంటున్న అంతర్గతరోడ్లు, పొలాలకు వెళ్లే డొంక రోడ్లు, స్మశానాలు లాంటి మౌలిక వసతులు కూడా గుర్తించాలన్నారు. ప్రజలు ఏమేమి కోరుకుంటున్నారో సర్వే చేసి, తమకు తెలియజేస్తే, వాటి ప్రకారం అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. కొన్నిచోట్ల పంచాయతీ కార్యదర్శులు తమకు సమాచారం సరిగా ఇవ్వటం లేదని కార్యాలయ సిబ్బంది ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయనవెంటనే ఎంపీడీవో కార్యాలయ సిబ్బందిని పిలిపించి మాట్లాడా రు. పి4 సిబ్బందికి అవసరమైన సమాచారం కచ్చితంగా ఇవ్వాలనిఆదేశించారు. పన్ను వసూళ్ల పైనాసమీక్ష చేశారు. మండలంలో పంచాయతీల వారీగా పన్ను వసూళ్ల గురించి అడిగి తెలుసుకున్నారు. మోపాడు, మాచవరం, కొండికందుకూరు, నరిశెట్టివారిపాలెం గ్రామాలలో పన్ను బకాయిలు ఎక్కువగా ఉన్నాయని అధికారులుఆయనకు వివరించారు. ఈ నెలాఖరులోగా 95 శాతం పన్నులు వసూలు చేయాలని, అప్పుడే గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి నిధులు సర్దుబాటు అవుతాయని తెలిపారు.



## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన.. ఆకుపాటి వెంకటేష్ (ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు)



**పాముూరు, మార్చి 20, క్రైం కౌంటర్** రంజాన్ పర్వదినం సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎంపీటీ సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ ముస్లిం సోదరులకు, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు. ప్రేమ, దయ, సహనం, సేవ, శాంతి అల్లా యొక్క ఆచరణ మార్గాలని, అల్లా చూపిన మార్గాన్ని ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు అనుసరించాలని కోరారు. అల్లా ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరారు. రంజాన్ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు పూర్తిచేసుకుని ఈద్-ఉల్-ఫితర్ జరుపుకుంటున్న ముస్లిం లందరికీ ఆ అల్లా చల్లని దీవెనలు ఉండాలని, రంజాన్ పండుగను కుటుంబ సమేతంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

## రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు-అంచూరి వెంకట రెడ్డి (పాముూరు మండలం టిడిపి ఉపాధ్యక్షుడు)



**పాముూరు, మార్చి 20,క్రైం కౌంటర్** రంజాన్ పర్వదినం సందర్భంగా పాముూరు మండల టిడిపి ఉపాధ్యక్షుడు అంచూరి వెంకటరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ముస్లిం సోదర,సోదరీమణులందరికీ ఈద్ ముబారక్ తెలిపారు. దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దాన ధర్మాలు, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరించే ఈ రంజాన్ ప్రజలకు సుఖసంతోషాలు కలిగించాలని, సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళికి హితాన్ని బోదించే రంజాన్ పండుగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని తెలిపారు..పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని పేర్కొన్నారు.

## రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు-ఇర్రి కృష్ణారెడ్డి (వై సి పి జిల్లా యువజన కార్యదర్శి)



**పాముూరు, మార్చి 20,క్రైం కౌంటర్** రంజాన్ పర్వదినం సందర్భంగా వైసిపి జిల్లా యువజన కార్యదర్శి ఇర్రి కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ముస్లిం సోదర,సోదరీమణులందరికీ ఈద్ ముబారక్ తెలిపారు. దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దాన ధర్మాలు, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరించే ఈ రంజాన్ ప్రజలకు సుఖసంతోషాలు కలిగించాలని, సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళికి హితాన్ని బోదించే రంజాన్ పండుగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని తెలిపారు..పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని పేర్కొన్నారు.

## రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు- షేక్ చాంద్ భాషా, షేక్ అబ్దుల్




**పాముూరు, మార్చి 20,క్రైం కౌంటర్** రంజాన్ పర్వదినం సందర్భంగా కనిగిరి నియోజకవర్గం మాజీ ఏఎంసి వైస్ చైర్మన్, పాముూరు పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ చాంద్ బాషా, నాలుగు ఎంపిటిసి షేక్ అబ్దుల్ శుక్రవారం ఒక ప్రకటనలో ముస్లిం సోదర,సోదరీమణులందరికీ ఈద్ ముబారక్ తెలిపారు. దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దాన ధర్మాలు, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరించే ఈ రంజాన్ ప్రజలకు సుఖసంతోషాలు కలిగించాలని, సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళికి హితాన్ని బోదించే రంజాన్ పండుగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని తెలిపారు..పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని వారు పేర్కొన్నారు.

## రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు-పువ్వాడి వెంకటేశ్వర్లు, ఏలూరు వెంకటేశ్వర్లు, టిడిపి శ్రేణులు




**పాముూరు, మార్చి 20,క్రైం కౌంటర్** రంజాన్ పర్వదినం సందర్భంగా పాముూరు మండల టిడిపి మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఏలూరు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కంబాలదిన్నే టిడిపి గ్రామ అధ్యక్షుడు మన్నం రమణయ్య, దోబగుంట గ్రామ కమిటీ అధ్యక్షుడు దయండే శంకర్, పాముూరు పట్టణ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి, కంబాలదీన్నే యూనిట్ ఇన్చార్జి గోళ్ళ వీరబాబు, మాజీ వార్డ్ మెంబర్ గడ్డం రామరావు, కనిగిరి నియోజకవర్గం తెలుగు యువత మాజీ అధ్యక్షుడు తడికమల్ల సుబ్బారావు, టిడిపి సీనియర్ నాయకులు ఇర్రి శ్రీనివాసులు రెడ్డి, మండ్ల మల్లికార్జున, కౌలూరి హనీఫ్ శుక్రవారం ఒక ప్రకటనలో ముస్లిం సోదర,సోదరీమణులందరికీ ఈద్ ముబారక్ తెలిపారు. దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దాన ధర్మాలు, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరించే ఈ రంజాన్ ప్రజలకు సుఖసంతోషాలు కలిగించాలని, సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళికి హితాన్ని బోదించే రంజాన్ పండుగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని తెలిపారు..పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని వారు పేర్కొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల ముస్లిం సోదరులకు కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలనుతెలియజేశారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు. ప్రేమ, దయ, సహనం, సేవ, శాంతి అల్లా యొక్క ఆచరణ మార్గాలని, అల్లా చూపిన మార్గాన్ని ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు అనుసరించాలని కోరారు. అల్లా ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలనిఆయన తెలిపారు. రంజాన్ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు పూర్తిచేసుకుని ఈద్-ఉల్-ఫితర్ జరుపుకుంటున్న ముస్లిం లందరికీ ఆ అల్లా చల్లని దీవెనలు ఉండాలని, రంజాన్ పండుగను కుటుంబ సమేతంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో ముందస్తు రంజాన్ వేడుకలు



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం,కందుకూరు రూరల్** పట్టణంలోని పాముూరు రోడ్డు నందు ఉన్న బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ పాఠశాలలో ముందస్తు రంజాన్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముస్లిం విద్యార్థులు మత పెద్ద సమక్షంలో ఖురాన్ పఠనం గావించారు. తదుపరి అందరికీ మిఠాయిలు,హలీం పంచిపెట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు గారు మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం ఆత్మ నిగ్రహం, దానధర్మాలు, మరియు భక్తికి నిదర్శనం అన్నారు. అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కరరావు మాట్లాడుతూ.. రంజాన్ మనకు శాంతి,సోదరభావం, క్షమా గుణం, సహనాన్ని బోధిస్తుందని.. మనుషులంతా ఈ సద్గుణాలను అలవర్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బెజవాడ నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు ఎమ్మెల్యే



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక. ఈద్ పండుగ మీ ఇంటికి కొత్త వెలుగులు తీసుకురావాలి. అల్లాహ్ దీవెనలతో మీ ఇంట ఆరోగ్యం, ఐశ్వర్యం నిండాలి. రంజాన్ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ. ముస్లిం కుటుంబాలకు పండుగ శుభాకాంక్షలను తెలియ జేశారు.

## పనులు నాణ్యతతోచేయాలి!

## ఎం ఎల్ ఏ ఇంటూరి



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**మండలం లోని పోకూరు నుంచి శాఖవరం, విఆర్ కోట, చీమలపెంట మీదుగా రాళ్లపాడు వరకు రోడ్డును అభివృద్ధి చేసే పనులకు ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు పోకూరులో శంకుస్థాపన శుక్రవారం చేశారు. రోడ్లు భవనాల శాఖ నుంచి ఎండిఆర్ గ్రాంట్ ద్వారా మంజూరైన 3 కోట్ల రూపాయలతో 18 కిలోమీటర్ల పొడవున రోడ్డును అభివృద్ధి చేయనున్నారు. ముందుగా పోకూరు లో ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. టిడిపి నేతలు, కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చిఆయన పైపూలవర్షం కురిపిస్తూ మేళతాళాలతో శిలాఫలకం వద్దకుతీసుకెళ్లారు. శంకుస్థాపన అనంతరంఆయన అధికారులతో మాట్లాడుతూ పనులు నాణ్యతతో త్వరగా పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ప్రస్తుతం రోడ్డుకు రెండు వైపులా ఉన్న డ్రైనేజీ కాలువలకు సమానంగా కొత్తరోడ్డును నిర్మించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్, జెఈ భరత్ రెడ్డి, ఎంపీడీవో శంకర్రావు, మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిన వెంకటేశ్వర్లు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, సోమినేని తిరుమలరావు, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, ఘట్టమనేని చెంచురామయ్య, నల్లమోతు రవీంద్ర, గురజాల బెంజిమెన్, నాగభూషణం, ఘట్టమనేని సీతయ్య, అత్తోట వెంకటేశ్వర్లు, ఆలూరి రాములు, పెగడ శ్రీనివాసులు, వంకాయలపాటి మాల్యాద్రి, చెరువుపల్లి సాంబయ్య, మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

క్రైం కౌంటర్
విజయవాడ

# స్మశాన కష్టాలు- పట్టించుకొని అధికారులు "స్మశాన వసతులు లేక ఇబ్బందులకు గురి అవుతున్న పెనుమల్లి కాలని వాసులు"



**ఎలూరు జిల్లా ముదినేపల్లి::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::** స్మశాన కష్టాలు–పట్టించుకొని అధికారులు "స్మశాన వసతులు లేక ఇబ్బందులకు గురి అవుతున్న పెనుమల్లి కాలని వాసులు" గ్రామపంచాయతీ పెనుమల్లి ఎస్సీ మాదిగ సీయోను కాలనీ స్మశాన వాటిక లేక ఎన్నో ఇబ్బందులు పడుతూ ఎస్.సీ.కాలని వాసులలో ఎవరన్నా మరణిస్తే వారి పార్థివదేహాన్ని మత ప్రకారం ఖననం చెయ్యాలంటే ఎస్.సీ. కులస్తులకు స్మశానం లేక పలు,పలు సార్లు ఎంతో మంది అధికారులకు తెలియచేసి,వ్రాత పూర్వకంగా ఇచ్చినా కూడా 3 తరాలనుండి ఎన్నో వ్యయ,ప్రయాసలకోర్చి గ్రామంనకు దూరంగా వున్న కాలవగట్టుపై ఇవతల గట్టునుండి అవతల గట్టుకి వెళ్ళాలంటే బ్రతికున్న వారికి ప్రాణ సంకటంగా మారి ఇబ్బందులు పడుతున్నామని, ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నాయని,నాయకులు ఓట్ల సమయంలో హామీలు ఇస్తున్నారని,అధికారులుకి తెలియపరిస్తే ఎంతో మంది వస్తున్నారు చూస్తున్నారు వెళుతున్నారని,మా గ్రామంలో మేము ఇప్పటికి మూడు తరాలు నుండి స్మశాన వాటిక లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని మానసిక బాధతోనూ, మాకు స్మశాన వాటికను ఏర్పాటు చేసేలా ఇప్పటికైనా నాయకులు,అధికారులు స్మశానవాటిక స్థలాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ వార్త పై స్పందించి న్యాయం చేయించాలని కోరుతున్నామన్నారు ఏసు పోగు ప్రకాష్ రావు, యేసు పోగు దానియేలు,కత్తి ఛార్జి, కత్తి ప్రభాకర్ రావు, కత్తి రాజు, కత్తి వందనం లు ఈ వీడియో లోని మా కష్టాలు చూసైనా అధికారులు,నాయకులు,సత్వర చర్యలు తీసుకోవాల్సిందిగాను కోరుతూ మాకు స్మశాన స్థలం ఏర్పాటు చేయించాలని కోరుకుంటూ మాకు న్యాయం జరిగేలా చూడమని పెనుమల్లి గ్రామంలోని ఎస్.సీ.ప్రజలు అభ్యర్థిస్తున్నారు

# దేవాన్ష్ జన్మదినం.. తిరుమలకు ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబం

**తిరుమల:మార్చి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ కుటుంబసమేతంగా తిరుమలకు చేరుకున్నారు. తనయుడు దేవాన్ష్ పుట్టిన రోజును పురస్కరించుకుని మంత్రి లోకేశ్ కుటుంబసభ్యులతో కలిసి తిరుమలకు చేరుకున్నారు. గాయత్రి నిలయం వద్ద వారికి టీటీడీ ఛైర్మన్, ఈవో, అదనపు ఈవో ఘనస్వాగతం పలికారు. శనివారం నాడు దేవాన్ష్ పుట్టిన రోజును పురస్కరించుకుని శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకోనున్నారు.కాగా, చంద్రబాబు సీఎం హోదాలో ఉన్నప్పటికీ తిరుమలలో మహాద్వార దర్శనం చేసుకునే అవకాశమున్నా ఆయన మాత్రం సాధారణ భక్తుల్లా క్యూ కాంప్లెక్స్ మార్గాన్నే ఎంచుకుని శ్రీవారి దర్శనం చేసుకోవడం విశేషం. సీఎంగా ఉన్నవారికి తిరుమలలో ప్రోటోకాల్ ప్రకారం మహాద్వార దర్శనం సౌకర్యం ఉంటుంది. అయితే, దేవుని ముందు అందరూ సమానమే అనే భావనతో చంద్రబాబు ఎప్పుడూ క్యూ కాంప్లెక్స్ ద్వారానే దర్శనం చేసుకుంటారు. తొలిసారి సీఎం అయినప్పటి నుంచీ ఆయన ఇదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పట్టువస్త్రాలు సమర్పించే సందర్భం మినహా, మిగతా అన్ని సందర్భాల్లో కుటుంబసభ్యులతో కలిసి సాధారణ మార్గాన్నే అనుసరిస్తున్నారు.సాధారణ భక్తుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే ఆయన క్యూ కాంప్లెక్స్ ద్వారా దర్శనానికి వెళ్తారని తెలుస్తోంది. అక్కడ భక్తులకు అందుతున్న సదుపాయాలు.. ప్రసాదం పంపిణీ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలను స్వయంగా పరిశీలిస్తారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని అధికారులకు సూచనలు ఇస్తారు. ఇక తిరుమలలో



అన్నదానం సేవకు కూడా చంద్రబాబు కుటుంబం నుంచి సహాయం కొనసాగుతోంది. ఎన్టీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన అన్నదానం ట్రస్ట్ ద్వారా భక్తులకు నిత్యం భోజనం అందుతోంది. దేవాన్ష్ పేరుతో ప్రతి ఏడాది విరాళం అందిస్తూ చంద్రబాబు కుటుంబం సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యమవుతోంది. ఇప్పటివరకు దేవాన్ష్ పేరుతో అనేక సార్లు విరాళాలు అందజేశారు. ఈ విధంగా సాధారణ భక్తుల్లా దర్శనం చేసుకోవడం ద్వారా సమానత్వానికి ప్రాధాన్యం ఇస్తూ, భక్తుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు సీఎం చంద్రబాబు.

# ఆగని వాన.. తీరని కష్టం

**వరుసగా రెండో రోజూ అకాల వర్షాలు**

**రాలిపోయిన మామిడి పిందెలు, నిమ్మకాయలు**

**నేలవాలిన వరి, అరటి, మినుము, మొక్కజొన్న**

**ఇతర పంటలకూ వాటిల్లిన నష్టం**

**అల్లూరి జిల్లా చింతపల్లిలో వడగళ్ల వాన**

**మరో 3 రోజులు వర్షాలు?**



వరుసగా రెండో రోజూ అకాల వర్షాలు కురవడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని అన్నదాతలు కన్నీరు పెడుతున్నారు. గురువారం కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులతో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఒకటి, రెండుచోట్ల భారీవర్షాలు కురిశాయి. గంటకు 40 నుంచి 50, అప్పుడప్పుడు 60 కి.మీ. వేగంతో గాలులు వీచాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి, జి.మాడుగులలో వడగళ్లు పడ్డాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో గురువారం కురిసిన మోస్తరు వర్షాలకు మొక్కజొన్న, మినుము, పెసర పంటలు మళ్లీ తడిచాయి. తడిచిన కారణంగా కాయలు రాలిపోతాయని, మినుము రంగుమారిపోతుందని, గింజలు రంగు మారిపోతాయని, రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ, పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాల్లో మొక్కజొన్న పంట నేలవాలింది. లంక భూముల్లో కోత అనంతరం ఆరబెటట్టిన మిర్చిపంట, ఉడకబెట్టి ఆరబోసిన పసుపు తడిచిపోయాయి. నెల్లూరు జిల్లాలో బుధ, గురువారాల్లో రాత్రిపూట కురిసిన వర్షాలకు కోతకు వచ్చిన వరి పైరు దెబ్బతినగా, మామిడి పూత, పిందెలు నేలరాలాయి. రాపూరు మండలం గోనుపల్లిలో వడగండ్ల వానకు దాదాపు 100 ఎకరాలకుపైగా వరి నేలవాలింది. రాంకూరు, గరిమెనపెంట గ్రామాల్లోని 100 ఎకరాల్లో మామిడి తోటల్లోని పూత, పిందె నేలరాలింది. నిమ్మ తోటల్లో పండ్లు రాలిపోయాయి. అనంతసాగరం మండలం పాతదేవరాయపల్లి, లింగంగుంట, మంగుపలి,?ల కామిరెడ్డిపాడు, అనంతసాగరం గ్రామాల్లో వరి దెబ్బతినగా, గుడిగుంట, గౌరవరం, గుడిగుంట గ్రామాల్లో మిరప, బొప్పాయి, పత్తి మెట్ట పైర్లు దెబ్బతిన్నాయి.

కొండాపురం, జలదంకి మండలాల్లో వరి కోతలు పూర్తి చేసిన రైతులు గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి ధాన్యం రాశులను కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనంతపురం జిల్లాలో రైతులకు రూ. 1.29 కోట్ల పంటనష్టం వాటిల్లినట్టు అంచనావేశారు. శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం ఎర్రోనిపల్లిలో వడగండ్ల వానకు కర్బూజ పంట ధ్వంసమైంది. తిరుపతి జిల్లాలో 1070 ఎకరాల్లో అరటి, వరి, తమలపాకు పంటలు దెబ్బతిన్నాయి. రైతులకు సుమారు రూ. 10.25 కోట్ల మేరకు నష్టం వాటిల్లింది. బాపట్ల జిల్లాలో గురువారం జల్లులు కురవడంతో కల్లాల్లో ఆరబెట్టిన మిర్చిని కాపాడుకోడానికి రైతులు శ్రమించాల్సి వచ్చింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు గ్రామాల్లో గురువారం వడగళ్లు పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. పూత, పిందె దశలో ఉన్న మామిడి పంటకు నష్టం వాటిల్లింది. కాపు దశలో ఉన్న జీడిమామిడి సైతందెబ్బతిందని రైతులు చెబుతున్నారు.

నేడు విస్తారంగా పిడుగుల వానలు

రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులతో వర్షాలు పడతాయని, గంటకు 40 నుంచి 50, అప్పుడప్పుడు 60కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల 23 వరకు కోస్తా, రాయలసీమలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కాగా, శుక్రవారం రాష్ట్రంలో విస్తృతంగా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శనివారం కోస్తాలో శ్రీకాకుళం నుంచి ప్రకాశం జిల్లా వరకు అక్కడక్కడ పిడుగులతో పాటు మోస్తరు వర్షాలు, రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడతాయని పేర్కొంది.



# షోకాజ్ నోటీసు..



**అమరావతి, మార్చి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసు ఉదంతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇద్దరు కీలక రాజకీయ నేతలు ఈ కేసులో ఇరుక్కోవడం, వారికి నిర్వహించిన డ్రగ్స్ పరీక్షల్లో 'పాజిటివ్' అని తేలడం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసులో ప్రధానంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డిల పేర్లు బయటకు రావడం సంచలనం సృష్టిస్తోంది.

టీడీపీ హైకమాండ్ సీరియస్..ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ.. క్రమశిక్షణ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ పేరు డ్రగ్స్ కేసులో వినిపించడమే కాకుండా, పరీక్షల్లో పాజిటివ్ అని తేలడంతో టీడీపీ హైకమాండ్ తీవ్రంగా పరిగణించింది.

సీల్డ్ కవర్‌లో ఎంపీ వివరణ..

టీడీపీ ప్రతిష్టకు భంగం కలిగించినందుకు గాను హైకమాండ్ ఎంపీ మహేశ్ కుమార్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసింది. దీనిపై స్పందించిన ఎంపీ, తన వివరణను ఒక సీల్డ్ కవర్‌లో పార్టీ కార్యాలయానికి పంపారు. ఈ లేఖను అందుకున్న ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వెంటనే చంద్రబాబుకి పంపించారు. ప్రస్తుతం ఈ లేఖలో ఎంపీ ఏం వివరణ ఇచ్చారనేది రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది.

ఎంపీపై చంద్రబాబు ఆగ్రహం..

డ్రగ్స్ కేసులో ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ పట్టుబడిన వ్యవహారంపై చంద్రబాబు మొదటి నుంచి సీరియస్‌గా ఉన్నారు. ఇటీవల తిరుపతిలో జరిగిన ఎమ్మెల్యేల సమావేశంలోనూ ఎంపీ పేరును ప్రస్తావిస్తూ చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

మొయినాబాద్ ఘటన: అసలేం జరిగిందంటే..?

హైదరాబాద్ శివార్లలోని మొయినాబాద్ ప్రాంతంలో జరిగిన ఒక ప్రైవేట్ పార్టీపై పోలీసులు మెరుపు దాడి చేశారు. ఈ పార్టీలో డ్రగ్స్ వినియోగం జరిగినట్లు సమాచారం రావడంతో ఈగల్ బృందం రంగంలోకి దిగింది. పార్టీలో పాల్గొన్న పలువురికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఎంపీ పుట్టా మహేశ్ కుమార్‌తోపాటు పలువురు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది.

# పేదల సంక్షేమం'పై తొలి సంతకం!



**అమరావతి, మార్చి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలుగు నూతన సంవత్సరాది తొలి రోజన పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేశారు. గురువారం ఉగాది పర్వదినాన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎ?ఫ)ఫైలుపై సీఎం సంతకం చేశారు. 6,787 మందికి లబ్ధి కలిగేలా రూ. 55.63 కోట్ల ఆర్థిక సాయం విడుదల చేశారు. ఆర్థికఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఈ సాయం ఎంతో ఉపశమనం కలిగించనుంది. ప్రభుత్వం ఏర్పడిన 21 నెలల కాలంలో ఆర్థిక చేయూత, వైద్య సహాయం, ఎల్‌వోసిల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం రూ. 1,241 కోట్లకు పైగా ఆర్థికసాయాన్ని కూటమి ప్రభుత్వం అందించింది. దీని ద్వారా 1,36,240 మంది పేదలకు లబ్ధి చేకూరింది. 2024లో 15,206 మందికి రూ. 184 కోట్లు, 2025లో 1,03,568 మందికి రూ. 889 కోట్లు, 2026లో ఇప్పటి వరకు 17,466 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం సాయం చేసింది. తెలుగు సంవత్సరాదిన పేదల సంక్షేమం ఫైలుపై సంతకం పెట్టడం సీఎంకు ఆనవాయితీగా వస్తోంది. అదే ఒరవడిని ఆయన కొనసాగించారు.

చంద్రబాబుకు ఆశీర్వచనం

ఉగాది పండగ సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు టీటీడీ, దుర్గగుడి అర్చకులు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి, దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ పాల్గొన్నారు.

# క్రై కౌంటర్ సినిమా





## ఎలాంటి జీవితం గడిపి.. చివరికి ఎలా వెళ్లిపోయావమ్మా..

తెలుగు సినిమా స్వర్ణయుగంలో మకుటం లేని మహారాణిగా వెలిగిన సావిత్రి జీవితం, ఆమె పోషించిన పాత్రల వలెనే నాటకీయమైన విషాదంతో ముగిసింది. నటిగా అద్భుతమైన విజయాలు సాధించినా, నిజజీవితంలో ఆమె అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మహారాణిలా జీవించిన ఆమె, చివరికి అనామకంగా ఈ లోకం నుంచి నిష్క్రమించారు. నూరేళ్ల మధురమైన కాలాన్ని 45 ఏళ్లకే శోకమయం చేస్తూ ఆమె వెళ్ళిపోవడం అనేకమందికి విచారం కలిగించింది. తాను అసహ్యించుకున్న ఈ ప్రపంచంలోనే ఏడాదిన్నర పాటు విగతజీవిలా పడి ఉండి, చివరికి 1981 డిసెంబర్ 26న నిశ్శబ్దంగా సెలవు తీసుకుని వెళ్ళిపోయారు.మద్రాసులో తండ్రి చౌదరి సంరక్షణలో ఉన్నప్పుడు మౌంట్ రోడ్డు, థౌసండ్ లైట్స్ ప్రాంతంలో అద్దె ఇంట్లో ఉన్న సావిత్రి, తొలిసారిగా 1958 మార్చి 1న టి.నగర్ హబీబుల్లా రోడ్డులో రెండంతస్తుల మేడను నిర్మించారు. ఆ తర్వాత నాలుగు ఇళ్లు కొన్నారు. అక్కినేని నాగేశ్వరరావు సారంగపాణి వీధిలో ఉన్న తన ఇంటిని దర్శకుడు ఆదుర్తి సుబ్బారావుకు అమ్మగా, సావిత్రి ఆ ఇంటిని కొనుగోలు చేశారు. ఇవి కాక మరో నాలుగు ఇళ్లు, ఊటీలో ఒక బంగళా ఆమెకు ఉండేవి. జెమినీ గణేషన్ తో వివాహం విఫలమై, నిర్వేదం ఆవరించిన తరువాత ఆమె మత్తును ఆశ్రయించారు. దీని కారణంగా ఆమె ఆస్తులన్నీ పోగొట్టుకున్నారు. చివరి రోజులను అన్నానగర్ లోని ఒక చిన్న అద్దె ఇంట్లో గడిపారు.1980 మే నెలలో ఒక కన్నడ చిత్రం షూటింగ్ కోసం సావిత్రి బెంగళూరు వెళ్లారు. మే 10న షూటింగ్‌లో పాల్గొని హోటల్ గదికి చేరుకున్న తర్వాత తీవ్రమైన అస్వస్థతకు లోనై అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. మరుసటి రోజు ఉదయం ఆమె స్పృహలో లేకపోవడం, నోటిలో నుంచి నురగ కారడం గమనించిన హోటల్ సిబ్బంది, యూనిట్ సభ్యులకు సమాచారం అందించారు. వారు ఆమెను ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, ఆసుపత్రి సిబ్బంది అడ్మిట్ చేసుకోవడానికి నిరాకరించారు. అంతకుముందే మలయాళ నటి శుభ ఆత్మహత్యకు ప్రయత్నించి, ఆసుపత్రిలో మరణించడంతో ఆమె బంధువులు ఆసుపత్రిపై దాడి చేయడంతో ఆ ఆసుపత్రి సావిత్రిని చేర్చుకోవడానికి భయపడింది. మరో రెండు ఆసుపత్రులు కూడా ఇదే విధంగా నిరాకరించడంతో, చేసేదేమీ లేక శివాజీ నగర్ బస్టేషన్ దగ్గర ఉన్న బేరింగ్ ప్రభుత్వ ఆసుపత్రిలో సావిత్రిని చేర్చారు.మూడు రోజులపాటు వైద్యులు ప్రయత్నించినా ఆమెలో ఎటువంటి గుణమూ కనిపించకపోవడంతో, మానసిక వ్యాధి నిపుణుడు డాక్టర్ శ్రీనివాసన్ సావిత్రిని పరీక్షించి, మానసికంగా ఆమె బాగానే ఉన్నారని నిర్ధారించారు. అన్ని పరీక్షల తర్వాత ఆమె కోమాలోకి వెళ్ళిపోయారని, బ్రెయిన్ సెల్స్ చాలా వరకు దెబ్బతిన్నాయని వైద్యులు తేల్చారు. సావిత్రి అస్వస్థతకు గురయ్యారని తెలిసినప్పుడు జెమినీ గణేషన్ మలేషియాలో ఉన్నారు. ఆయన తన మొదటి భార్య బాబ్జీని, సావిత్రి కూతురు చాముండేశ్వరిని వెంటనే బెంగళూరు పంపించారు. మే 18న జెమినీ గణేషన్ కూడా బెంగళూరు చేరుకుని, సావిత్రిని పలకరించగా, ఆమె అతి కష్టం మీద ఒక్క క్షణం కళ్ళు విప్పి భర్తను చూసి కన్నీరు పెట్టుకున్నారు కానీ నోట మాట రాలేదు. కన్నడ కంఠీరవ రాజ్ కుమార్ అనేకసార్లు ఆసుపత్రికి వచ్చి సావిత్రిని చూసి వెళ్లారు.మే 27 వరకు చూసి, అపస్మారక స్థితిలో ఉన్న సావిత్రిని మద్రాస్‌కు తీసుకువచ్చి, లేడీ వెల్లింగ్టన్ ఆసుపత్రిలో మూడు నెలలపాటు చికిత్స చేయించారు. తర్వాత ఆమెను అన్నానగర్ లోని ఆమె అద్దెకుంటున్న ఇంటికి తీసుకువెళ్లారు. రోజులు, వారాలు, నెలలు గడిచాయి. సావిత్రి మంచానికి అతుక్కుపోయి సంవత్సరం గడిచింది. అలా పడుకుని ఉండటం వల్ల వీపంతా పుళ్ళు పడ్డాయి. పత్రికల్లో ఆమె అపస్మారక స్థితి గురించి వార్తలు చూసి, విజయవాడలోని హోమియో వైద్యుడు డాక్టర్ వాసు కదిలిపోయి, తన వైద్యంతో ఆమెను బాగు చేయగలనని నమ్మకంతో మద్రాస్ చేరుకుని కుటుంబ సభ్యుల అనుమతితో వైద్యం ప్రారంభించారు. అక్కినేని నాగేశ్వరరావు, దాసరి నారాయణరావు వంటి ప్రముఖులు కూడా ఆమెను పరామర్శించారు. తెలుగు, తమిళ ప్రేక్షకులు సావిత్రి కోలుకోవాలని ప్రార్థనలు చేశారు.సావిత్రి వైద్యానికి అవుతున్న ఖర్చులో చాలా భాగం ఆమె అన్నానగర్ కు వచ్చిన తర్వాత సంపాదించుకున్న డబ్బులోనిదే. అంతకుముందు ఆమె సంపాదించిన సంపద అంతా ఆదాయపు పన్ను అధికారులు జప్తు చేశారు. బ్యాంకు ఖాతాలు కూడా జప్తు చేయబడ్డాయి. కోమాలోకి వెళ్ళిన 596వ రోజు అంటే, 1981 డిసెంబర్ 26 రాత్రి 10:30 గంటలకు మహానటి తుది శ్వాస విడిచారు. అయితే, సావిత్రికి మరణం లేదు. ఆమె జ్ఞాపకాలు, ఆమె అద్భుతమైన నటనా ప్రతిభ తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి.



## ఆకు కూరలు వండే ముందు ఇలా చేస్తున్నారా? ప్రమాదమే..!

ఆకుకూరలు మన ఆరోగ్యానికి చాలా మంచివి. కానీ వాటిని వండే ముందు కొన్ని విషయాల పట్ల జాగ్రత్త వహించడం చాలా ముఖ్యం. చాలా మంది మార్కెట్ నుండి తెచ్చిన ఆకుకూరలను నేరుగా కోసి వండుకుంటారు. కానీ అలా చేయడం పెద్ద పొరపాటు అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే కొన్ని ఆకుకూరలు మట్టిలో పెరుగుతాయి. అందువల్ల మట్టి వాటికి అంటుకుంటుంది. వాటిని కడగకుండా వండటం వల్ల వాటిలోని మట్టి, మలినాలు మన శరీరంలోకి ప్రవేశించి అనారోగ్యానికి కారణం కావచ్చు. ఇది మన ఆరోగ్యానికి హానికరం. అందుకే వాటిని కోసి వండే ముందు ఒకటి లేదా రెండుసార్లు కడగడం ఉత్తమం.

ఆకులను తొలగించండి: మీరు ఆకుకూరలను శుభ్రం చేస్తుంటే, ముందుగా చేతితో ఆకులను తీసివేయండి. తర్వాత వాటిని దులిపి శుభ్రం చేయండి. దీనివల్ల వాటిపై ఉన్న పురుగులు రాలిపోతాయి. ఇప్పుడు ఒక పెద్ద గిన్నెలో నీళ్లు నింపి, ఆకుకూరలను చిన్న ముక్కలుగా చేసి అందులో వేసి కడగండి. ముందుగా సగం ఆకుకూరలను నీటిలో 3-4 సార్లు కడగండి. దీనివల్ల వాటి నుండి దుమ్ము, మురికి పూర్తిగా తొలగిపోతాయి. తర్వాత వాటిని తరిగి వండుకోండి.

బేకింగ్ సోడా: కూరగాయల ఆకులకు అంటుకున్న పురుగులను తొలగించాలనుకుంటే, ఒక టీస్పూన్ బేకింగ్ సోడాను నీటిలో కలపండి. ఇప్పుడు ఆ కూరగాయలను అందులో వేసి 15 నిమిషాల పాటు వదిలేయండి. ఆ తర్వాత వాటిని శుభ్రమైన నీటితో రెండు మూడు సార్లు కడగండి. పురుగులు సులభంగా ఊడిపోతాయి. మీరు కావాలనుకుంటే, కూరగాయలను వెనిగర్ నీటిలో కూడా నానబెట్టవచ్చు.

మెష్ బ్యాగ్: మీరు మీ ఆకుకూరలను సులభంగా శుభ్రం చేయాలనుకుంటే, మెష్ బ్యాగ్‌ను ఉపయోగించండి. ఆకుకూరలను తరిగి బ్యాగ్‌లో పెట్టండి. ఒక పెద్ద కుండ లేదా బకెట్‌లో నీళ్లు నింపి, ఆ మెష్ బ్యాగ్‌ను అందులో ముంచండి. దీనివల్ల ఆకుకూరల నుండి దుమ్ము, ధూళి, కీటకాలు అన్నీ తొలగిపోతాయి.

0ఉప్పుతో కడగడం: ఆకుకూరలను కోసి ఉప్పు నీటిలో కడగండి. దీనివల్ల ఆకులకు అంటుకున్న పురుగులు కూడా తొలగిపోతాయి. ఆకుకూరలను కడగడానికి, మీ దగ్గర ఉన్న ఒక పెద్ద గిన్నెను తీసుకోండి. కోసిన ఆకుకూరలన్నింటినీ ఒకేసారి కడగకుండా, వాటిని 3 భాగాలుగా విభజించి, నీటితో 2-3 సార్లు కడగండి. ఈ సులభమైన చిట్కాలను పాటించడం ద్వారా, మీరు వాటి నుండి పోషకాలను పొందడమే కాకుండా ఆరోగ్యంగా కూడా ఉంటారు.



## మల్టీగ్రైయిన్ పిండి అందరికీ మంచిది కాదా?

ఆధునిక జీవనశైలిలో ఆరోగ్య స్పృహ పెరగడంతో చాలా మంది సాధారణ గోధుమ పిండికి బదులుగా మల్టీగ్రెయిన్ పిండిని వాడుతున్నారు. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని భావించే మల్టీగ్రెయిన్ పిండి అందరికీ సరిపడకపోవచ్చు. ప్రకటనల్లో చూసినట్లుగా ఇది అందరికీ అమృతం లాంటిది కాదు. కొన్ని ప్రత్యేక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీనిని తీసుకునే ముందు జాగ్రత్త వహించాలని నిపుణులు సూచిస్తున్నారు. లేదంటే, కొన్ని సందర్భాల్లో ఇది ఆరోగ్యానికి మేలు కంటే కీడే ఎక్కువ చేయవచ్చు అంటున్నారు. ఎలాంటివారు ఈ పిండిని తినకూడదో ఇక్కడ చూద్దాం.. మల్టీగ్రెయిన్ పిండిలో గోధుమలతో పాటు జొన్నలు, సజ్జలు, రాగులు, సోయాబీన్ మరియు శనగలు వంటి వివిధ రకాల ధాన్యాలు కలుస్తాయి. ఇది పీచు పదార్థం మరియు ప్రోటీన్లకు మంచి వనరు అయినప్పటికీ, అందరి శరీరతత్వానికి ఇది సెట్ అవ్వదు. మీ శరీర అవసరాలకు అనుగుణంగా ధాన్యాలను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. జీర్ణక్రియ సమస్యలు ఉన్నవారు: మల్టీగ్రెయిన్ పిండిలో ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటుంది. జీర్ణశక్తి తక్కువగా ఉన్నవారు లేదా ఐబీఎస్ వంటి సమస్యలు ఉన్నవారు దీనిని తింటే ఆహారం త్వరగా అరగదు. దీనివల్ల కడుపు నొప్పి, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు తలెత్తుతాయి. కిడ్నీ రోగులు: కిడ్నీ సమస్యలతో బాధపడేవారు తక్కువ పొటాషియం, ఫాస్పరస్ ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. మల్టీగ్రెయిన్ పిండిలో వివిధ రకాల చిరుధాన్యాలు కలవడం వల్ల వీటి శాతం పెరుగుతుంది, ఇది కిడ్నీలపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది.

థైరాయిడ్ సమస్యలు: చాలా మల్టీగ్రెయిన్ మిశ్రమాలలో సోయాబీన్ పిండిని కలుపుతారు. సోయాలో ఉండే కొన్ని పదార్థాలు థైరాయిడ్ మందుల పనితీరును అడ్డుకుంటాయి. కాబట్టి థైరాయిడ్ ఉన్నవారు సోయా లేని పిండిని ఎంచుకోవాలి.

అలర్జీ బాధితులు: మార్కెట్లో దొరికే పిండిలో ఏయే ధాన్యాలు ఏ నిష్పత్తిలో ఉన్నాయో స్పష్టంగా తెలియదు. గ్లూటెన్ పడని వారు లేదా కొన్ని రకాల ధాన్యాల పట్ల అలర్జీ ఉన్నవారు దీనిని వాడటం వల్ల చర్మ సమస్యలు లేదా శ్వాస ఇబ్బందులు రావచ్చు.

నిపుణుల సలహా: బయట దొరికే రెడీమేడ్ ప్యాకెట్ల కంటే, ఇంటి వద్దే మీకు కావలసిన ధాన్యాలను తగిన నిష్పత్తిలో కలిపి పిండి పట్టించుకోవడం ఉత్తమం. ప్రారంభంలో తక్కువ పరిమాణంలో తిని, మీ శరీరానికి అది పడుతుందో లేదో గమనించాలి.

నోట్: ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే.. ఏమైనా సమస్యలతో బాధపడుతుంటే.. ఆరోగ్య నిపుణులను సంప్రదించడం మంచిది.

## ఐపీఎల్ ఫ్రాంచైజీలకు దిమ్మతిరిగే షాక్..

మార్చి 28 నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ 2026కు ముందు ఆటగాళ్ల గాయాలు జట్లకు పెద్ద తలనొప్పిగా మారాయి. ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్ల విభాగంలో భారీ నష్టం కలగడం జట్ల బలహీనతను పెంచుతోంది. ఈ సీజన్‌కు దూరమైన ఫాస్ట్ బౌలర్లలో ఆస్ట్రేలియా నుంచి పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, నాథన్ ఎలిస్, జాక్ ఎడ్వర్డ్స్ ఉన్నారు. న్యూజిలాండ్ నుంచి లాకీ ఫెర్గూసన్, ఇంగ్లాండ్ నుంచి సామ్ కరన్, భారతదేశం నుంచి హర్షిత్ రాణా కూడా ఈ జాబితాలో ఉన్నారు.

గాయాలే ప్రధాన కారణం..

ఈ ఏడుగురిలో ఆరుగురు ఆటగాళ్లు గాయాల కారణంగా ఐపీఎల్ నుంచి దూరమయ్యారు. ఫిట్‌నెస్ సమస్యలు జట్లకు పెద్ద దెబ్బగా మారాయి. ముఖ్యంగా హర్షిత్ రాణా మోకాలి గాయం నుంచి కోలుకోలేకపోవడం వల్ల పూర్తిగా బయటపడ్డాడు.

కొందరు ప్రారంభ మ్యాచ్‌లకే దూరం..

పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, లాకీ ఫెర్గూసన్ మాత్రం మొత్తం సీజన్‌కు దూరం కావడం లేదు. వీరు ప్రారంభ మ్యాచ్‌లు లేదా తొలి భాగానికి మాత్రమే అందుబాటులో ఉండరు. కమిన్స్ ఇంకా గాయం నుంచి కోలుకోకపోవడం వల్ల సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఇది నష్టం. హేజిల్‌వుడ్ కూడా తొలి రెండు మ్యాచ్‌లకు దూరంగా ఉండనున్నాడు.ఫెర్గూసన్ ప్రత్యేక పరిస్థితి..

లాకీ ఫెర్గూసన్ గైర్హాజరీకి గాయంతో పాటు వ్యక్తిగత కారణాలు కూడా ఉన్నాయి. జాతీయ జట్టు బాధ్యతలు, కొత్తగా పుట్టిన బిడ్డతో సమయం గడపాలనే నిర్ణయం వల్ల అతను తొలి మ్యాచ్‌లకు దూరమవుతున్నాడు.

పూర్తిగా తప్పుకున్న 4గురు పేసర్లు..

సామ్ కరన్, నాథన్ ఎలిస్, జాక్ ఎడ్వర్డ్స్, హర్షిత్ రాణా మాత్రం మొత్తం సీజన్‌కే దూరమయ్యారు. చెన్నై, రాజస్థాన్, కోల్‌కతా వంటి జట్లకు ఇది పెద్ద నష్టం. ముఖ్యంగా ఎలిస్ హామ్‌స్ట్రింగ్ గాయం చెన్నై జట్టును ఇబ్బందుల్లోకి నెట్టింది.

జట్ల వ్యూహాలపై ప్రభావం..

ఈ గాయాల వల్ల జట్లు తమ బౌలింగ్ కాంబినేషన్ మార్చుకోవాల్సి వస్తోంది. బ్యాకప్ ప్లేయర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది మ్యాచ్ ఫలితాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే కీలక పేసర్లు దూరమవడం టోర్నీపై ప్రభావం చూపనుంది. అయితే యువ ఆటగాళ్లకు ఇది మంచి అవకాశంగా మారే అవకాశం కూడా ఉంది.




## ప్రపంచకప్‌నకు టీమిండియా స్క్వాడ్.

2027 వన్డే వరల్డ్ కప్‌నకు ఇంకా ఏడాదిపైగానే సమయం ఉన్నప్పటికీ, బీసీసీఐ ముందుగానే జట్టు రూపకల్పనపై దృష్టి పెట్టింది. గత ఐసీసీ టోర్నీల్లో విజయాలు సాధించిన భారత జట్టు, ఈసారి కూడా ట్రోఫీపై కన్నేసింది.శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో కొత్త దిశ..

ఇటీవల భారత వన్డే, టెస్ట్ జట్లకు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహిస్తున్నాడు. అయితే అతని కెప్టెన్సీలో జట్టు ప్రదర్శన మిశ్రమంగా ఉంది. ఆస్ట్రేలియా పర్యటనలో సిరీస్ కోల్పోవడం, స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో ఓటమి ఎదురవడం బీసీసీఐ ఆలోచనలను ప్రభావితం చేసింది.

ఐపీఎల్ ప్రదర్శనపై ఎంపికలు..

బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఐపీఎల్ 2026 మ్యాచ్‌లను జాగ్రత్తగా పరిశీలించనుంది. ప్రతి సెలెక్టర్ వారానికి కనీసం ఒక మ్యాచ్‌ను ప్రత్యక్షంగా లేదా టీవీ ద్వారా వీక్షిస్తూ ఆటగాళ్ల ఫామ్, ఫిట్‌నెస్‌ను అంచనా వేయనున్నారు.

అజిత్ అగార్కర్ నేతృత్వంలోని ఈ కమిటీ వరల్డ్ కప్‌నకు సరైన జట్టును ఎంపిక చేయడంలో కీలక పాత్ర పోషించనుంది.

20 మంది ప్రాబబుల్స్ జాబితా..

వరల్డ్ కప్ కోసం బీసీసీఐ సుమారు 20 మంది ఆటగాళ్ల జాబితాను సిద్ధం చేయాలని భావిస్తోంది. ఇందులో శుభ్‌మన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, కేఎల్ రాహుల్ వంటి కీలక ఆటగాళ్లు ప్రధానంగా ఉంటారు.

కొత్త ఆటగాళ్లను ఎక్కువగా ప్రయోగించకుండా, స్థిరమైన జట్టుతో ముందుకు వెళ్లాలనే ఆలోచన ఉంది.

టెస్ట్ క్రికెట్‌పై స్పష్టమైన దృక్పథం..

టెస్ట్ క్రికెట్‌లో ప్రయోగాలకు బీసీసీఐ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. బుమ్రా, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ వంటి బౌలర్లు ప్రధాన ఎంపికగా కొనసాగనున్నారు. ఆఫ్ఘానిస్థాన్‌తో జరిగే టెస్ట్ మ్యాచ్‌లో కూడా వీరే కీలకంగా ఉండనున్నారు.


రోహిత్-కోహ్లీ భవిష్యత్తు..

టెస్ట్, టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే ఆడుతున్నారు. ఇటీవలి సిరీస్‌ల్లో వీరి ప్రదర్శన స్థిరంగా ఉండటం గమనార్హం. అయితే ప్రతి మ్యాచ్ వీరి కెరీర్‌కు కీలకంగా మారుతోంది. వరల్డ్ కప్ జట్టులో వీరికి స్థానం దక్కుతుందా అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది.

తదుపరి సిరీస్..

భారత జట్టు ఈ ఏడాది జూన్‌లో ఆఫ్ఘానిస్థాన్‌తో ఒక టెస్ట్, మూడు వన్డే మ్యాచ్‌లు ఆడనుంది. ఈ సిరీస్ కూడా వరల్డ్ కప్ జట్టు ఎంపికపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

బీసీసీఐ ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేస్తుండటం భారత జట్టు సీరియస్‌నెస్‌ను చూపిస్తోంది. అనుభవం, యువత కలయికతో 2027 వరల్డ్ కప్‌కు బలమైన జట్టు సిద్ధం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.



Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No‘s: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In